# భువన ఘోష

★

★ మాన్స ★

[చాలా పాతపాట, ఆరోజున మొట్టమొదటి సారిగా విన్నాను. విశాఖ, బీచ్‌గాలి....సముద్రపు నిశ్శబ్దపుహోరు....అశాంతిహృదయం.. దూరాన పిల్లల ఆటల కేకలు....తేలిపోతున్న నవ్వు .. కెరటాల రొద....పక్క నిశ్శబ్దంగా నడుస్తున్న మిత్రుడు...అన్నీ ఒక్కసారిగా ఆగిపోయాయి

"విన్నావా ఆ పాట?" మాట గొంతుకలోనే మిగిలిపోయింది....కెరటాల గోల ఒక్కసారిగా చెవిలో గోలపెట్టింది... గుండె దడదడ విసిరి స్తోంది....దూరాన ఎగురుతూన్న పిట్ట పల్టీలు కొట్టింది,....వాతావరణ మంతా ఒక్కసారిగా గగ్గోలుగా చిందరవందరయింది....

"ఎవరు పాడారు ఆ పాట?" మ మూలకు నెట్టి "ఏమిటా పాట?" "ఎందుకు పాడారు?" ఆందోళన ... ఆలోచనలు.... అల్లకల్లోలం.... ఒక్కక్షణం అనిపించింది "నిజంగా పరిస్థితులకి బానిసలమా మనం? పరిస్థితుల్ని అదుపులోకి తీసుకురాలేం?"

ఎవరు పాడారు ఆ పాట? ఆ పాయంత్రం? ఏ వేదనతో....ఏకోర్కెతో....ఎవరిని పిలుస్తూ.... ఎన్ని భ్రమలతో ... వినిపించని...కనిపించని - జీవితపు ఏలా లిత్యంకోసం....

ప్రపంచమంతా ఆక్షణాన ఆందోళనను జయించిన.... పాపాన్నంతా వడపోసి విగ్గుతీల్చిన... వినూత్నానందం వెల్లి విరిసింది. నా చుట్టూ వాతావరణమంతా....ఆందోళనతో ఎగిరెగిరి పడుతున్న కెరటాలు...దూరాన "బోయ్" ఎర్రనిదీపం.... చీకటిలో డాల్ఫిన్స్‌నోస్ అన్నీ కలసి జీవిత మీద....ప్రపంచంమీద ఒక్కసారిగా అభిమాన ....వాత్సల్యం .... గౌరవం .... పునరుజ్జీవిం చేశాయి.

"........వినలేను.... భ్రమోయించకు .... ఆ బాధలో... ఆ వేదనతో....జీవితం క్రూరయాత్ర అయిపోతోంది....ఇం కెంతసేపు ఈ ఆరాట ......"ఎందుకంత తపన? ఏ వాస్తవిక ప స్థితులకోసం...ఎందుకంత బాధపెడుతున్నా విన్నా....ప్రపంచంలో సంతోషపెట్టేవి మరేవీ లేవు నీకు....ఎంతటి గుండె బరువుతో....ఎంత బాధా పూరిత హృదయాన్ని చీల్చుకువస్తోంది. ఈ నిశ్శబ్ద సంగీతం...ఏమూల సత్యాలకోసం ఈ అన్వేషణ...."

వెలిగి వెలిగి లైట్ హౌస్ కళలు మార్చింది ....ఎగురుతూన్న జండా గాలికి రెపరెప కొట్టు తుంది....ఓడల్లో దీపాలు నీటిలో చిన్నచిన్న పీడల మేడలు కడుతున్నాయి...ఇంకా దూరాన 'మేఘాల్లో చిన్న మెరుపు మెరిసి టక్కుగా ఆ పోయింది.]

గడిచిన రోజులు మంచి రోజుల్లా కనిపించాయి...చుట్టూవున్న ప్రపంచంమీద అనురాగం, మమకారం ఏమయ్యాయో తెలీదు....ఎందుకు నాలోయింత భయం, ఆవేశం, కోపం, చిరాకు ప్రవేశించాయో తెలీదు. ఎవరితోనూ మాటాడట మంటే ఎందుకింత అసహ్యమో అర్థంకాదు,

పరిస్థితులు మారాయి. మార్కెట్‌లో చింత

పండు వెల మానవ హృదయాలమీద మాంద్యం తీసుకొచ్చింది. దొరకని ఓవర్టైమ్ కారణంగా వ్యక్తులు భూస్థాపితంచెయ్యబడ్డారు తెలియనికారణానికి గుమాస్తాల ఉద్యోగాలు ఊడాయి పశువుల కళ్లల్లో మెరిసినే లాఠీదీపాలు మనుషుల్ని గుడ్డలు విప్పి నడిరోడ్లమీద పరేడ్లు చేయి చాయి. డఫేదారు పెళ్లాంతో కాపరంచెయ్యటం మానేశాడు. చదువులేక విద్యార్థిమహాశయుడు చినిగిన గుడ్డల్తో తిరుగుతున్నాడు చెట్టునాటు ప్రజలను ఐశ్వర్యవంతుల్ని చెయ్యమని 'దీవిస్తు "ఎంప్లిఫయిర్" రోజుకి అరవై ఉపన్యాసాలిచ్చింది .... మిత్రుడు హఠాత్తుగా శత్రువయ్యాడు....రోజులు నల్లగా తెల్లారి రక్తంతో ఎర్రబడి ముగిసాయి . . చినిగిన చెప్పుల్తో .... కాలిన కడుపుల్తో .. మండుతున నిప్పులా మానవుడు కాలే ఎర్రని ఇసుకలో నిలబడ్డాడు ...

అతనికి కనిపించేదొకటే దృశ్యం....ఎంతదూరం పోయినా నీడలా వెంటాడుతూ. ..భూతంలా పెరిగిపోతూ.... ప్రతినిత్యం ...ఎంతనడిచినా . ఎంతదూరం పోయినా.... ఇంకా ఇంకా అవతల ....అతలతీరాన్ని అనుకొని . . ఆ వేదన .... క్రోధం....ఊరుమ మోత్తనంమీదుగా ఎన్ని మలుపులు తిరిగినా ఇంకా మరికొన్ని మలుపులల్లో ఉండిపోయిందాభవనం..., చక్కని డీలక్స్ కారు విశృంఖలంగా సందుతిరిగి పైప్లోంచి గుప్పున పొగ వదిలి ...రేడియో సంగీతం వినిపించి...టెన్నిస్ కోర్టుకు పక్కగా....ఫ్యాక్టరీ గొట్టాలమీదుగా.... సినిమాహౌస్ సందులోంచి...కిలకిల నవ్వే లిప్ స్టిక్ పెదాలతో దూరంగా వెళ్లి భవనం చేరుకుంది. మానవుడుచేసిన పాపమల్లా ఒక్కటే.... అలా చూడటం.... తుపాకులమోత అతని చెవిలో వినిపించింది. టియర్గాస్కు ఒక్కొక్కరి విక్కిరై పోయారు....లాఠీదెబ్బలు వీపుమీద మోగి ఫ్యాక్టరీ ఇనపకొలిమి మద్యగా....తీసుకెళ్లి పారేసి చుట్టూ కటకటాల పోలీసుల్ని అర్డి

— విరాళం —



మన మ్యునిసిపాలిటీ నిర్మించబోయే కాలేజీకినీ వొంతుకూడ కొంత విరాళం యివ్వాలి!

కాఫీయా? టీయా? సార్! టీ కావలిస్తే ఎంతైనా యిస్తా"

---

నెప్పుల ప్రత్యేక కావలాలను ఏర్పాటు చేయించింది ...మనిషి మాటాడటంలేదు పెదాలు కొరికి కొరికి రక్తం, కళికార్చాడు. ప్రతీకారం తీసుకోవాలని అతనికి తెలీకముందే ప్రారంభించాడు....

కొరియాలో యుద్ధం....బెల్జియంలో రాజా గారి పట్టాభిషేకం-అమెరికాలో నిరుద్యోగం... ఇవేమీ అతనికి (రామరామ నిజంగా) తెలియవ్. ఇవన్నీ అతని దోవలో అర్ధవక్రం కాత్త ఓవర్టైమ్ ....కొత్త మనశ్శాంతి... రెండుచుక్కల ఉద్యోగం ...రెండు బొన్సుల అతని భార్యతో నవ్వు.... నాలుగు కొన్ల యవ్వనంలేనివాడిగా చేశాయి.... ఎంతదూరం ఆశతో నడిచినా....ఎంత ఆవేదనలో మునిగినా....అతనికి కానివాళ్లు ఎందరో మహానుభావులు అతని జీవితాన్ని తోలుబొమ్మలాట ఆడించారు. బంతిని గోల్ చెయ్యాలని జరిగే

బ్రహ్మాండ ప్రయత్నానికి మనిషి అడ్డు తగుల్తోనే ఉన్నాడు ఇంకా విశ్వాయంతో.... నడుస్తూనే వున్నాడు....

అందుకేనా నాలో ఈ భయం? కోపం? చిరాకు? నాటకంలో రోజా పాత్రధరిస్తున్నవాడి రాత్రి తొమ్మిదిన్నర మనసున్నిలావుంటుందేం ఈ రోజుల్లో నా ఆలోచనా పరంపర?

జీవితం విశాఖవీథుల్లో పడితగ్గకుండా ప్రవహిస్తుంది.. నూత్న శిశువు ముఖంమీద వెల్లి విరిసే ఆనందం ఎక్కడా కనిపించదేం? ఎవరూ బాధలేని ... ఆతృతలేని . కల్మషంలేని ఒక్కనవ్వు చిరుగానైనా నవ్వరేం? ఇంటికిపోతూ మత్తు సంపెంగ ఎవరూ పట్టుకెళ్ళరేం? ఆటవస్తువు పాపలకు అందనివస్తువులయి పోయాయేం?

జీవితానికి గ్రహణం పట్టింది జీవితం అన్నపదానికి అర్థంపోయి ... వెక్కిరింపుకింద ... వెక్కి వెక్కి ఏడ్చిన ఏడుపుకింద...కాలిపోయే పావలా...తీతువుకూతలా నానార్థాల వెలిసింది. మానవుని చెయ్యి జోశ్యంచూసి "నువ్వు యుద్ధంవల్ల చనిపోతావు" అని జోశ్యం చెప్పింది మారణాయుధం. "అయినా నన్ను సృష్టించావు నువ్వు" అంది నవ్వుతూ. "వీరవద్దావ్" అంది జీవితం..." నేనుకాదు సృష్టిస్తవిన్ను... నేను పసిపాపని...వారి పెదాలమీద చిరునవ్వును... బుగ్గల్లో... అరిచేతుల్లో ... పాదాలో ఎరుపును సృష్టించాను దూరాన పొలాల్లో కనిపించే గాలిని సృష్టించాను...నయాగరానా సృష్టి..." "మరి నన్ను?" రెట్టించి గర్వంగా అడిగింది మారణాయుధం... "నిన్నా? నిన్ను? నన్ను విధ్వంసం చెయ్యాలనుకునేవాళ్ల ... భస్మాసురుడు ... కీచకుడు...హిరణ్యాక్షుడు ... గాలి... నీరూ చాప చుట్టాలా చుట్టాలని కలలు కంటున్న...వెర్రి కలలు - వెర్రికలలు..."

[సాయంత్రమయింది...సముద్రంలో ఎర్రని పీరలు పరుచుకొంటున్నాయి ... చీకటి ప్రపంచాన్ని చుట్టుకుంటోంది - కెరటాల ఆందోళన హెచ్చిపోయింది. చంద్రోదయంలో మానవుని పరిపూర్ణ బింబం సముద్రంమీద వెల్లి విరిసింది... "మోనాలీసా" నవ్వుతో ఎన్నో కలల స్వరూపంతో జీవితవారసుడు మానవుడు ఉదయించాడు. అతను వేలితో చూపించాడు..."అలంకరించావాను అందంగా ఈ ప్రపంచాన్ని... పగిలిపోయిన కన్నీళ్ళ ఫలితం ఈ ప్రపంచం ... విలువైన నా బలిదానాల ఫలితం మీరంతా... ధ్వంసం చేస్తారా, న్యాయమా? మీశక్తికి మించినపని కాదూ ఇది?"

మళ్లీ అదేపాట వినిపించింది హఠాత్తుగా, విశ్వసంగీతంలా...ఎంతో దూరంగా దగ్గరగా... ఎన్నో రోజుల నెలల అవతల...అదే వేదన... అదే తపన...

ఆపాట వింటుంటే ఈ రోజున జాగువ్వ... చిరాకు ... భయం...ఆ వేదన అనిపించలేదు... "ఇంకెంతోకాలం అవసరంలేదు. నీ ఆవేదన అర్థంచేసుకోగలను... అలాచూడు... పూటతోటలు-జన్మించే శిశువులు... వందేవంటలు ...ఆనందంతో నృత్యంచేసే ఆడపిల్లలు ... కిలకిల నవ్వే పక్షులు ఆనందంగా ఎగిరే పక్షులు ...మానవుడు తిరిగి జన్మిస్తాడు ... శాంతివెల్లి విరుస్తుంది. ,ఆ రోజున నీ పాట అతనికి వినిపిస్తుంది... వెంటనే వస్తాడు. .. నీవు వెలిగించిన హృదయజ్యోతికి అర్థం కనిపిస్తుంది ,. విశాఖ సముద్రంలో కెరటాలు నిలువుయెత్తున లేచి నీకు ...అతనికి స్వాగత వచనం పలుకుతాయి ... ఆ రోజున నువ్వు . నేను...అతను ... వెరశి మానవుడు భవనాన్ని చేరతాం ... భవిష్యత్తు నవ్యమానవుని దర్శనంచేసుకు మన పాదాలముందు వాత్సల్యంతో దొర్లుతుంది ... మార్దవం ... లాలిత్యం పర్యాయ పదాలుగా జీవితం విఘంటువులో వెలుస్తుంది.

నిశ్శబ్దంగా ఆలోచనా పర్వంలో మిత్రుడు పఠనం సాగిస్తున్నాడు.

ఆ రోజు విన్న సంగీతానికి కృతజ్ఞత.